01ATP15.qxd:01ATP15.qxd 16/08/22 11:49 PM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 16 ఆగస్టు 2022 పేజీలు : 04

జిల్లాను ప్రగతి బాట పట్టిస్తా

- జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి- 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకావిష్కరణ చేసిన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి

సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న మంత్రి, కలెక్టర్, ఎస్పీలు

అనంతపురం, ఆగస్టు 15 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ప్రగతి పథంలో ముందుకు నడిపించేందుకు కృషి చేస్తామని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి,రాష్ట్ర విద్యుత్, సైన్స్ అండ్‌టెక్నాలజీ, అటవీ-పర్యావరణ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం అనంతపురం నగరంలోని పోలీస్‌పెరేడ్‌గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసి, అనంతరంజాతీయ గీతాలాపన చేశారు. తదనంతరం సాయుధ దళాల గౌరవ వందనాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎస్పి పక్కీరప్ప స్వీకరించారు. ఆ తర్వాత 76వ స్వాంతత్ర్య దినోత్సవ సందేశాన్ని మంత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 76వ స్వాంతత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాప్రజలకు శుభాకాంక్షలుతెలియజేశారు. దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించేందుకు మహాత్మాగాంధీ, నేతాజీ శుభాష్‌చంద్రబోస్, లాలా లజపతిరాయ్, భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ లాంటి సమరయోధులు తమ జీవితాలను అర్పించారని, ఆ మహనీయుల త్యాగాలు మనకు స్ఫూర్తి దాయకమన్నారు. నవ్యాంధ్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర చరిత్రలో సురర్ణ అధ్యాయం మొదలైందని, సత్పరిపాలనే లక్ష్యంగా స్వచ్ఛమైన, అవినీతి రహిత, వివక్షత లేని, పారదర్శక పాలన అందించే దిశగా ప్రజాభ్యుదయమే పరమావధిగా తమ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం ప్రతి పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఒక జిల్లాకు ఏర్పాటు చేయడంలో భాగంగా 63 మండలాలుగాఉన్న అనంతపురం జిల్లానుఅనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తిగా ఈ ఏడాది ఏప్రిల్ 4వ తేదిన ఆవిర్భించాయన్నారు. ప్రస్తుతం అనంతపురం జిల్లా 7శాసనసభ, రాప్తాడు నియోజకవర్గం పాక్షికంగా కలిపి 31 మండలాలలతోఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా స్వాతంత్ర్యాన్ని సాధించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఆగస్టు 1వ తేది నుంచి 15వ తేది వరకు 15 రోజులపాటు వివిధ కార్యక్రమాలు విజయవంతంగా చేపట్టామన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉంచేందుకు ముఖ్యమంత్రి సారధ్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ ఏడాది జూన్ మాసం నుంచి ఆగస్టు 12వ తేది వరకు వరుణుడి కరుణ జిల్లాలో 154.3 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతంకు గాను 239.9 మి.మీ వర్షపాతం నమోదైందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా నవరత్నాలలోభాగంగా ప్రభుత్వం వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ కింద ఈ ఏడాది జిల్లాలో 2.87లక్షల కుటుంబాలకు 387కోట్ల51లక్షల రూపాయలను వారి ఖాతాల్లో జమా చేశామన్నారు. జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకు 2వేల 294 మంది కౌలు రైతులకు పంట సాగు హక్కుపత్రాలను అందించామన్నారు. ఖరీఫ్ 2021కి సంబంధించి 49,964 మంది రైతులకు 9కోట్ల80లక్షలు సున్నా వడ్డీ పంట రుణాలురైతుల ఖాతాల్లో జమా చేశామన్నారు. 2021 ఖరీఫ్‌లో జరిగిన పంట నష్టానికి పరిహారంగా డా.వైఎస్ఆర్ ఉచిత పంటల భీమా పథకం కింద 2.32 లక్షల మంది రైతులకు 629 కోట్ల 75 లక్షల రూపాయలు వారి ఖాతాల్లో జమా చేశామన్నారు. జిల్లాలో పట్టు పరిశ్రమ అభివృద్ధికి 19లక్షల ప్రోత్సాహం అందించామన్నారు. నవరత్నాల్లో భాగంగా వృద్దులు, చేనేత కార్మికులు, వితంతువులు, కళాకారులకు మొదలగు వారికి ఫించన్లు అందిస్తున్నామని, ఈ సంవత్సరం జులై నాటికి 2లక్షల 72వేల564 మందికిగాను 274కోట్ల రూపాయలు అందించామన్నారు. మనబడి నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడంలో భాగంగా జిల్లాలో మొదటి దశలో 698 ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి 172కోట్ల 19 లక్షలరూపాయలతో మౌలిక సదుపాయాలు కల్పించామని, రెండవ దశలో 1121 పాఠశాలలకు 327కోట్ల 72 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పనులు చేపడుతున్నామన్నారు. జగనన్న గోరుముద్ద కార్యక్రమం ద్వారా జిల్లాలో 2లక్షల 20వేల 852 మంది విద్యార్థులకు లబ్ది చేకూర్చామన్నారు. జగనన్న విద్యాకానుక కార్యక్రమం ద్వారా 1వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు చదువుతున్న 2లక్షల 34వేల 671 మంది విద్యార్థులకు 39కోట్ల 14 లక్షలరూపాయల ఖర్చుతో కిట్లను అందజేశామని తెలిపారు. జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 73వేల 393 మంది లబ్దిదారులకు ఇళ్లను మంజూరు చేస్తూ 1321.07 కోట్ల రూపాయలను కేటాయించామన్నారు. ఏపి టిడ్కో ద్వారా 630 కోట్ల రూపాయలతో 12వేల 96 గృహ నిర్మాణాలు చేపట్టామన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లోని 258లే ఔట్లలో 296 కోట్ల 78లక్షలు వ్యయంతో విద్యుదీకరణ పనులు చేపడుతున్నామని, అలాగే వీటిలో 6కోట్ల 62 లక్షలరూపాయల వ్యయంతో నీటి సదుపాయం కల్పించామని, వీటితో పాటు 48లే ఔట్లలో ఒక కోటి 40 లక్షల రూపాయలు ఖర్చు చేసి విద్యుత్‌లైన్లు మార్చామన్నారు. ఇంటి పట్టాలతోపాటు స్థలం కలిగి ఉండి హక్కు లేని 34,335 మంది లబ్దిదారులకు పోసెషన్ పర్టిఫికెట్‌లను మంజూరు చేశామని, 90 రోజుల్లో ఇంటి పట్టాల మంజూరు కార్యక్రమం కింద 5వేల377 మందికి ఇంటి పట్టాలు మంజూరు చేయడంతోపాటు స్థలాన్ని కూడా స్వాధీనం చేశామన్నారు. అలాగే గ్రామ/వార్డు సచివాయాల గురించి జగనన్న చేదోడు పథకం, వైఎస్ఆర్ కాపు నేస్తం, వైఎస్ఆర్ వాహన మిత్ర నేతన్ననేస్తం, జలజీవన్ మిషన్ తదితర పథకాల గురించి, జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి తెలియజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభ్రివృద్ధి, సంక్షేమ పథకాల ఫలితాలను ప్రజలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అభివృద్ధి పథంలో అనంత జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఐజి రవిప్రకాష్, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, నగర మేయర్ వసీం, డిఆర్‌ఓ గాయత్రిదేవి, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, నగర పాలక సంస్త డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, సిపిఓ ప్రేమచంద్ర, ఆర్డిఓలు మధుసూధన్, నిశాంత్‌రెడ్డి, రవీంద్ర, వ్యవసాయశాఖ జెడి చంద్రనాయక్, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, జిల్లాపరిషత్ సీఈఓ భాస్కర్‌రెడ్డి, డిఇ శామ్యూల్, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, పలువురు కార్పోరేటర్లు, ప్రజలు పాల్గొన్నారు.

హోరెత్తిన జయహో నినాదాలు

- అనంతను ఆకట్టుకున్న సాంస్కృతిక వేడుకలు
- ఉత్తమ అధికారులకు అవార్డులు
- అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- హాజరైన ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- తరలి వచ్చిన ప్రజా ప్రతినిధులు, అధికారులు

ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం అందుకుంటున్న పిఆర్ డిఇ రాచం రెడ్డి భాస్కర్‌రెడ్డి

ఉత్తమ అధికారి అవార్డు అందుకుంటున్న జడ్పి సిఇఓ భాస్కర్‌రెడ్డి

అనంతపురం సిటీ, ఆగస్టు 15 ప్రభాతవార్త

ఆజాదికా అమృత్ మహోత్సవాలలో భాగంగా అనంతపురం నగరంలోని పోలీస్‌పెరేడ్‌గ్రౌండ్‌లో సోమవారం నిర్వహించిన 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జయహో నినాదాలు హోరెత్తించాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పోలీస్‌పెరెడ్‌గ్రౌండ్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపనను చేపట్టారు. జిల్లా వంచాయితీరాజ్ శకటం, పశు సంవర్ధకశాఖ శకటాలు ప్రదర్శించారు. ఇదే సందర్భంలో జిల్లా పోలీసు డ్వాగ్స్ నిర్వహించిన విన్యాసాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం రక్షక్ ప్రీ ప్రైమరీ పాఠశాల విద్యార్థులు దేశ నాయకుల వేషధారణతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కెజిబివి కూడేరు విద్యార్థులు నింగి వంగి నేలకొంగి నృత్యరూపం, పామిడి టిసి ప్రభుత్వ హైస్కూల్ దేశ్‌కి రంగీలా నృత్యాలు, బ్రాహ్మణ పల్లి మణిపాల్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు జయహో నృత్యాలు, గార్లదిన్నె కెజిబివి విద్యార్థుల పాడుదమా స్వేచ్ఛా తలారి రంగయ్య, డిఐజి రవి ప్రకాష్, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, మేయర్ వసీం, ఎడిసిసిబ్యాంకు చైర్మన్ లిఖిత, పలువురు అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

ఉత్తమ అవార్డు అందుకున్న డిఇ రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డి : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పెరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో ఉత్తమ అధికారిగా పంచాయితీరాజ్ డిఇ రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతులు మీదుగా అనంతపురం సబ్‌డివిజన్ డిఇగా కొనసాగుతున్న రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు డిఇ రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

ఉత్తమ అధికారిగా జడ్పి సిఇఓ భాస్కర్‌రెడ్డి : జడ్పి సిఇఓ భాస్కర్‌రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. నగరంలోని పోలీస్‌పెరెడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతులు మీదుగా జడ్పి సిఇఓ భాస్కర్‌రెడ్డి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ పక్కీరప్ప ప్రత్యేక వాహనంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లాప్రగతి నివేదికను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చదివి వినిపించారు. ఈసందర్భంగా జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖలు తమ అభివృద్ధిని వివరిస్తూ నిర్వహించిన శకటాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. తలుత దిశ శకటం, అగ్నిమాపక శకటం, గృహ నిర్మాణ శకటం, ఆరోగ్యశాఖ శకటం, వ్యవసాయ శాఖ శకటం, అమృత్ సరోవర్‌శకటం, విద్యాశాఖ శకటం, జలజీవన్‌మిషన్ శకటం, గీతం, గొల్లపల్లి మాంటిస్సోరి ఎలైట్ ఇంగ్లీష్ మీడియంకు చెందిన 250 మంది విద్యార్థులు ఈ జెండా నృత్య రూపకాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం జిల్లాలో ప్రతిభ కనబర్చిన 49 మంది జిల్లా స్థాయి అధికారులతోపాటు 58 విభాగాలకు చెందిన 304 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతులు మీదుగా అందజేశారు. అనంతరం సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లను ప్రజా ప్రతినిధులు అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి, ఎంపి

కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ వైద్య సేవలు

- 300 కోట్లతో అనంత ప్రభుత్వ ఆసుపత్రి విస్తరణ
- ఎమ్మెల్యే అనంత కృషితో అనంత నగర అభివృద్ధి
- ఎంసిహెచ్ బ్లాక్ నిర్మాణానికి భూమి పూజలో మంత్రి పెద్దిరెడ్డి

ప్రభుత్వ ఆసుపత్రి విస్తరణకు భూమి పూజ చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

అనంతపురం సిటీ, ఆగస్టు 15 ప్రభాతవార్త

రాష్ట్రంలో కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి విస్తరణ పనులకు సోమవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరు కాగా కార్యక్రమంలో అనంతపురం ఎంపి తలారి రంగయ్య, అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ మహ్మద్ వసీం చేతుల మీదుగా ఎంసిహెచ్ బ్లాక్ నిర్మాణానికి ఆర్ అండ్‌బి కార్యాలయ ప్రాంగణంలో భూమి పూజ చేశారు. అనంతరం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. గతంలో అనంతపురం జిల్లాకు ఏయిమ్స్ ఆసుపత్రి మంజూరు కాగా నాడు అధికారంలో ఉన్న చంద్రబాబు నిర్వాకం వల్ల ఏయిమ్స్ ఆసుపత్రిని మంగళగిరికి తీసుకెళ్లారన్నారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి విస్తరణ ఆవశ్యకతను తీసుకెళ్లారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందించి ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని ఆర్‌అండ్‌బి, ఇరిగేషన్, ఇతరాత్ర ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన 8.5 ఎకరాలభూమిని ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీ చేయడమే కాకుండా రూ.300 కోట్లు ఆసుపత్రి విస్తరణకు నిధులు కేటాయించారన్నారు. అనంతపురం జిల్లా అంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఎనలేని మమకారమని అందులోభాగంగానే అనంతపురం మీదుగా చిత్తూరుకు తీసుకెళ్లాల్సిన నీటి విషయంలో కూడా మీరు పట్టించుకోవద్దని, అవసరమైతే ఇతరాత్ర మార్గాల ద్వారా చిత్తూరు జిల్లాకు నీరు ఇస్తామని, స్వయంగా ముఖ్యమంత్రి తమతో చెప్పారన్నారు. రాజకీయ అనుభవం ఉన్న ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అనంతపురం శరవేగంగా అభివృద్ధి చేస్తున్నారని, ఒకే ఉత్తర్వుతో రూ.300 కోట్లు ఆసుపత్రి విస్తరణకు నిధులు తెచ్చిన ఘనత కూడా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికే దక్కుతుందని ప్రశంసించారు. పేదల ఆరోగ్యం కోసం నాడు మహానేత వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంతోపాటు 108, 104 వ్యవస్థలను నాటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి తీసుకొస్తే మాజీ ముఖ్యమంత్రి మిగతా 4 లో

ప్రగతిపథంలో భారత్ - అధోపథంలో ఆంధ్ర ప్రదేశ్

- మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ

పతాకావిష్కరణ చేసిన గోనుగుంట్ల సూర్యనారాయణ

ధర్మవరం టౌన్, ఆగష్టు 15 ప్రభాతవార్త

ప్రధాని నరేంద్రమోడీ 8 ఏళ్ళ పాలనలో దేశం ప్రగతిపథంలో పయనిస్తుండగా ముఖ్యమంత్రి అనాలోచిత విధానాలతో రాష్ట్రం అభివృద్ధిలో అధోగతిపాలవుతోందని మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ పేర్కొన్నారు. ఆజాద్ అమృత్‌మహోత్సవాల సందర్భంగా సోమవారం ధర్మవరంలోని తన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రినేతృత్వంలో దేశం ప్రపంచ దేశాలతో సాటిగా గణతికెక్కుతోందన్నారు. భారతదేశాన్నిశక్తివంతమైన దేశంగా ప్రపంచదేశాధినేతలు కీర్తిస్తుండడం గర్వకారణమన్నారు. రాబోయే25 సంవత్సరాలు దేశాభివృద్ధికి కీలకమని, అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నామని తెలిపారు. శత వసంతాల స్వాతంత్ర్య భారతావని అభివృద్ధి చెందిన దేశంగా వర్ధిల్లుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. పేదరిక నిర్మూలనతో పాటు యువతకు ఉద్యోగాల కల్పన సాధ్యమవుతుందని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతకానితనంలో రాష్ట్ర అభివృద్ధి 20 ఏళ్ళు వెనుకపడుతోందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి నిరోధకంగా మారిందని వాపోయారు. లోపభూయిష్టమైన విధానాలతో రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలతో పాటు ఉన్న పరిశ్రమలు కూడా పక్కరాష్ట్రాలకు తరలుతున్నాయని ఆరోపించారు. మూడున్నరసంవత్సరాల్లో రాష్ట్రంలో రోడ్ల నిర్మాణాలు అసలే లేవని, మరి ఇరిగేషన్ ప్రాజెక్టులుఎక్కడని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధిలో బీహార్ కన్నా రాష్ట్రం వెనుకపడిందని ఆయన వాపోయారు. దీంతో రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యతో పాటు పేదరికంపెచ్చుమీరుతోందని వాపోయారు. తన హయంలో ధర్మవరం నియోజకవర్గంలో 385 కిలోమీటర్ల తారు రోడ్డు వేశామని, ఇది కేంద్ర ప్రభుత్వ పెద్దలతో పాటు నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల సహకారమేనన్నారు. నేడు ఒక్క గుంతకూడా పూడ్చిందిలేదని ఆయన విమర్శించారు. ఎప్పుడూ ఎక్కడా జరగని అభివృద్ధి ఈ నియోజకవర్గంలో జరిగిందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జ్ఞానోదయం పొంది రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని ఆయన హితవు పలికారు. స్వాతంత్ర్య సంగ్రామ యోధుల త్యాగఫలితంగా లభించిన స్వాతంత్ర్యఫలాలు అందరికీ అందాలని ఆయన ఆకాంక్షించారు. స్వాతంత్ర్య సాధనలో అమరులైన మహనీయులు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఆయన సూచించారు. అంతరాలు మరచి సమిష్టి కృషితో దేశాభివృద్ధికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన దేశ ప్రజలను కోరారు. పతాకావిష్కరణ అనంతరం మిఠాయిలు పంచి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలోనాయకులు తుంపర్తి పరమేష్, పామిశెట్టి శివశంకర్, సుదర్శనరెడ్డి, డిష్ రాజు, అరవిందరెడ్డి, శ్రీనివాసులులతో పాటు పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫలించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కల

- రామగిరి బంగారు గనుల అంశంలో మరో ముందడుగు
- మార్చిలో టెండర్లు పిలిచిన ప్రభుత్వం
- ఈ నెలాఖరులో ఖరారు కానున్న టెండర్లు

అనంతపురం, ఆగస్టు 15 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి బంగారు గనులను తెరిపించేలా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కల త్వరలోనే నెరవేరబోతోంది. ఈ గనుల పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తుంది. పరిటాల రవీంద్ర హయాంలో ఈ గనులు మూతపడ్డాయి. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే కాగానే తెరిపించే అంశాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే నిర్విరామంగా చేసిన కృషితో స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఈ ఏడాది మార్చిలో ఆన్‌లైన్ టెండర్లకు ఆహ్వానించింది. దేశంలో ఎక్కువగా బంగారం గనులు వున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కూడా ఒకటి. అయితే తాజాగా ఇక్కడ వున్న 10 మైన్స్‌తో పాటు ఉత్తరప్రదేశ్‌లోని గోల్డ్‌మైన్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. రెండు రాష్ట్రాల్లో బంగారుగనులు, దేశ జిడిపికి మైనింగ్ రంగం సహకారం అందించడానికి చేస్తున్న ప్రయత్నాల మధ్య ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని 13 బంగారు గనులను వేలం ద్వారా ప్రైవేటు వక్తులకు ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని 10 బ్లాకుల్లో, ఐదు బ్లాకుల వేలం ఆగస్టు 26న జరగవచ్చని మిగిలిన ఐదు బ్లాకులను ఆగస్టు 29న వుండే అవకాశం వుందని ప్రభుత్వ తాజా సమాచారమని పిటిఐ వార్తా సంస్థ వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌లోని బంగారు గనుల్లో రామగిరి నార్త్‌బ్లాక్, బొక్సంపల్లి నార్త్‌బ్లాక్, బొక్సంపల్లి సౌత్‌బ్లాక్, జవాకుల-ఎ బ్లాక్, జవాకుల-బి బ్లాక్, జవాకుల-సి బ్లాక్, జవాకుల-డి బ్లాక్, జవాకుల-ఐ బ్లాక్, జవాకుల-ఎఫ్ బ్లాక్ వున్నాయి. అయితే బంగారు గనుల కోసం టెండర్లు ఆహ్వానిస్తూ మార్చిలో నోటీసులు వెలువడ్డాయి.

ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

02ATP15.qxd:02ATP15.qxd 16/08/22 10:55 PM Page 1

ఘనంగా 75 సం॥రాల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో..

టిడిపి కార్యాలయంలో...

ఉన్నం వ్యక్తిగత కార్యాలయంలో..

కళ్యాణదుర్గం, ఆగస్టు 15 ప్రభాతవార్త

75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వివిధ రాజకీయ పార్టీల నాయకుల అధ్వర్యంలో జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. స్తానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్ వద్ద టిడిపి ఇన్‌చార్జి ఉమామహేశ్వర నాయుడు జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. అనంతరం జాతీయ పతాకాలను చేతబట్టి అంభేద్కర్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించి, సర్కిల్‌లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో బానిసత్వ బాధలు పడ్డామని, స్వాతంత్ర్యంలో బాధ్యతగా స్వాతంత్ర్యోధమ స్ఫూర్తితో దేశ ప్రజలందరూ ముందుకు సాగాల్సిన అవశ్యకత ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధర ్యంలో స్థానిక రాజీవ్‌గాంధీ బస్సు షెల్టర్ వద్ద జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుడు కంబదూరు ఓబయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిసిసి ప్రచార కార్యదర్శి రాంభూపాలరెడ్డి మాట్లాడుతూ దేశ సంపద దేశప్రజల కోసమే ఉపయోగపడాలన్నారు. కాగా మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయచౌదరి అధ్వర్యంతో తన క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ జండాను అవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో అయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్య ద్వారానే స్వాతంత్ర్యోధ్యమ సూర్పితో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశం

నార్తు ఉన్నత పాఠశాలలో...

విద్యార్థులకు ప్రోత్సాహాలు అందిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, ఆగస్టు 15 ప్రభాతవార్త

పేదరికం విద్యకు అడ్డుకారాదని, ఉన్నత విద్యావంతులు అయిన నాడే వ్యక్తిత్వ వికాసంతో పాటు స్వాతంత్రోద్యమస్ఫూర్తితో దేశభవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశాన్ని అందుకోవచ్చని పలువురు వక్తలు పేర్కొన్నారు.అజాది కా అమృత్ మహోత్సవ్ ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న 75 సంవత్సరాల స్వాతంత్రోద్యమ వేడుకల్లో భాగంగా స్థానిక ఉన్నత పాఠశాల(నార్తు), కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఆయా పాఠశాలల విద్యాకమిటీ చైర్మన్లు జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. అనంతరం నార్తు స్కూలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు గాయిత్రిబాయ్, జ్రాపికల దాత విశ్రాంత తెలుగు ఉపన్యాసకులు వెంకటేశులు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల బానిసత్వంలోని భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో మహాత్ు ని సారధ్యంలో సాగిన ఉద్యమాన్ని, స్వేచ్ఛాభారత సాధన అంశాలను వివరించారు. కాగా కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గందమనేని శ్రీనివాసులు అధ్యక్షతన సాగిన సమావేశంలో పలువురు వక్తలు ప్రసంగించారు. అనంతరం పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన వారికి విద్యాకమిటీ చైర్మన్ ప్రేమావతి, వైఎస్ చైర్మన్ తిప్పేస్వామిల చేతుల మీదుగా పంపిణీ చేసారు. అలాగే స్తాంత్రోద్యమ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, క్రీడాంశాల పోటీల్లో విజేతలకు జ్రాపికల దాత వెంకటేశులు చంద్ర, లింగప్రసాద్‌ల చేతుల మీదుగా జ్రాపికలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరు అశోక్, విశ్రాంత తెలుగు ఉపన్యాసకులు జిఆర్ వెంకటేశులు,కెసి వెంకటేశులు, జిలాన్, జర్నలిస్టుల సంఘం జిల్లా ఉపా ధ్యక్షులు లింగప్రసాద్, అధ్యాపక బృందం, విద్యాకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

బెళుగుప్ప, ఆగస్టు 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలు, ప్రభుత ్వ కార్యాలయాలు, సన్‌రైజ్, శ్రీనివాస విద్యానికేతన్ లలో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయంలో ప్రాథమిక సహకారబ్యాంకు వద్ద ఎంపిపి పెద్దన్న జాతీయ జండాను ఎగురవేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీ మహాత్ముడు, నెహ్రూ, అంభేద్కర్, సుభాష్ చంద్రబోసు,భగత్‌సింగ్, ఝాన్సీ లక్ష్మిబాయ్, అల్లూరి సీతారామరాజు అనాటి త్యాగాల వల్ల స్వాతంత్ర్యం వచ్చిందని, వారి జ్రాపకాలను అందరికీ తెలియచేసారు. శ్రీనివాస విద్యానికేతన్ మూడు వందల అడుగుల జాతీయ పతాకాన్ని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనాటి స్వాతంత్ర్య సమరయోదుల వేషధారణలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, వైఎస్ఆర్ నాయకులు, ప్రతిపక్షపార్టీల నాయకులు పాల్గొన్నారు.

స్థూపం నిర్మాణానికి భూమి పూజ

బెళుగుప్ప, ఆగస్టు 15 ప్రభాతవార్త

స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు స్థూపం నిర్మాణానికి వైఎస్ఆర్, టిడిపి నాయకులు, ఉపాధ్యాయులు, వ్యాపార వర్గాలు, రైతులు సమిష్టిగా మన దేశానికి స్వాతంత్ర్యం 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్థూపం నిర్మించాలని సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఒక్కరోజులోనే లక్షరూపాయలు విరాళం నాయకులు అందజేసారు. ఈ స్థూపానికి మండలంలో ఉండే అందరు అధిక సంఖ్యలో దాతలు విరాళాలు అందజేయాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న, మల్లికార్జున,తిప్పయ్య,వేణుగోపాల్, ఈశ్వరప్ప,శ్రీనివాసులు, రైతులు, వ్యాపారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శీర్పి చెరువు నందు అజాదికా అమృత్ మహోత్సవాలు

బెళుగుప్ప, ఆగస్టు 15 ప్రభాతవార్త

మండల పరిధిలో శీర్పి చెరువు ఎంపిఓ కృష్ణమూర్తి అధ్వర్యంలో కరువు ఉపాధి పనులు చేసే కూలీలు అ చెరువు పూడిక తీయుటకు రూ.65లక్షలు మంజూరు కాగా, సోమవారం మండలంలో పనిచేసే పీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అధికారులు జండా ఎగురవేసారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ గ్రాంటు కింద మంజూరు అయినది కాబట్టి అయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ పీరాసాబ్, ఎంపిడిఓ యాదవేంద్ర,ఇఓఆర్‌డి మురళీకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభకు పురస్కారం ప్రధానం

అవార్డు అందుకున్న డాక్టర్ ప్రవీన్‌కుమార్, సర్వేయర్ సూర్యనారాయణరెడ్డి

డి.హిరేహాళ్ ఆగస్టు 15 ప్రభాతవార్త

డి.హిరేహాళ్ మండలంలోని వైద్యాదికారి ప్రవాన్‌కుమార్, ఆరోగ్య విద్యాబోదకులు కెంచె లక్ష్మినారాయణ, మండల సర్వేయర్ సూర్యనారాయణరెడ్డి అవార్డులు అందుకున్నారు. సోమవారం స్వాతంత్ర్య దినోత్సవ స్వర్ణోత్సవాల సందర్భంగ జిల్లా ఇన్‌ఛార్జ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, జిల్లాకలెక్టర్ నాగలక్ష్మి చేతుల మీదుగా ఈ అవార్డుల ప్రశంసా పత్రాలు అందుకున్నారు. వైద్యాధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వందశాతం ప్రజారోగ్యంకు సేవలందించి అన్నివర్గాల ప్రజల ఆరోగ్యంను కాపాడి వారికిచ్చిన టార్గెట్‌ను వంద శాతం పూర్తి చేసినందుకు ఈ అవార్డు దక్కింది. మండలంలో భూ రీసర్వేలో ఉన్నతాధికారుల ఆదేశాలను ఆచరించి వంద శాతం రీ సర్వే పనులు పూర్తిచేసి నందుకు సర్వేయర్‌కు అవార్డు దక్కింది. తమ పనితీరుకు దక్కిన అవార్డుతో ఎంతో ఆనందంగా ఉందని అవార్డు గ్రహితులు ఆనందం వ్యక్తం చేశారు.

ఎందరో త్యాగధనుల ఫలితం: ఎంపీడీఓ

ఫ్లాగ్ మార్చ్ చేస్తున్న విద్యార్థినిలు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థినిలు

జెండా వందనం చేస్తున్న అధికారులు

డి.హిరేహాళ్ ఆగస్టు 15 ప్రభాతవార్త

మన పెద్దలు లక్షలాది మంది త్యాగధనల ఫలతం స్వాతంత్ర్యమని ఎంపీడీఓ భాస్కర్‌బాబు కొనియాడారు. సోమవారం ఆయన ఎంఈఓ తిమ్మప్పతో కలసి డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఆవరణలో ప్రిన్సిపాల నారాయణస్వామి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం విద్యార్థినిలు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థినిలు తల్లిదండ్రులతో కలసి తిలకించి ఆనందించారు. విద్యార్థులు నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ ఆలరించ్, నృత్యాలు, ఆజాద్ క అమృత్ మహోత్సవం పై విద్యార్థినిలు చేసిన ఆటలు అందరిని ఆకట్టుకుంది. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ముందుగా విద్యార్థినిల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ఆయన కొనియాడారు. స్వాతంత్ర్య స్వేచ్ఛ వాయువుల కోసం అహింస మార్గంలోను, హింస మార్గంలోను ఉద్యమాన్ని మువ్వెత్తున ఎగిసి పడేలా చేయడం ద్వారా తెల్ల దొరలు మన దేశాన్ని వదిలిపెట్టి పోయారని తెలిపారు. 75 వ భారతవాణి స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు అనేక కీలక పరిణామాలకు వేదికగా మారిందని ఆయన కొనియాడారు. విద్యార్థులు ఉన్నత చదువులతో అత్యున్నత శిఖరాలు అధిరోహించి జన్మనిచ్చిన గ్రామానికి, తల్లిదండ్రులకు, దేశానికి వన్నెతేవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. మండల పరిధిలోని పలు కార్యాలలయాల్లో ఎంపీపీ ఎం.పవిత్ర, జెడ్పీటీసీ హసీనాబాను, వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి, రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి బోజరాజునాయక్ పలు కార్యాలయాల్లో జెండా ఎగరవేశి వందనం చేశారు. కార్యక్రమాల్లో ఆయా పంచాయతీల కార్యదర్శులు, సర్పంచులు, ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా బృందం, విద్యార్థులు జాతీయ జండాను ఎగరవేసి వందనం చేశారు. మండల 16 పంచాయతీలోని సచివాలయాల్లో సర్పంచులు జాతీయ జెండాను ఎగరవేసి వందనం చేశారు.

ఎందరో మహానుభావుల త్యాగమే ఈ స్వాతంత్ర్యం

ర్యాలీగావెళ్తున్న 150 అడుగుల జెండా, జెండాను ఎగురవేస్తున్న తహశీల్దారు

బొమ్మనహాళ్, ఆగస్టు 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని పలు గ్రామాల్లోగల సచివాయాలు ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శివ, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు శ్రీనివాసులు, వెలుగు కార్యాలయంలో ఎపిఎం సురేఖ, విద్యుత్‌కార్యాలయంలో ఎఇ లక్ష్మిరెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ బాషా, పిహెచ్‌సిలో డా.తహరున్నీసా, పశువైద్యశాలలో వెంకటరెడ్డి, బిసి హాస్టల్‌లో కుళ్లాయిస్వామిలు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంతో మంది ప్రాణాలను ఫణంగాపెట్టి భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమర వీరుల తాగమే నేడు స్వాతంత్ర్య దినోత్సవం అన్నారు. అనంతరం ఉద్దేహాళ్ గ్రామంలో యువకులు 150 అడుగుల మువ్వన్నెలజెండాను జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి ఊరేగింపుగా వాల్మీకి విగ్రహం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఆటలపోటీల్లో గెలుపిందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వచ్చిన వారికి మెమెంటోలు అందించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా ఎంపిపి యు.పద్మ, వైస్ ఎంపిపి రమేష్, హెచ్ఎం శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యాయ బృందం, మండల కన్వీనర్ ఈవ్వర్‌రెడ్డి, వైఎస్ఆర్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, లోకేష్, కోటేశ్వర్‌రెడ్డి, ఉద్దేహాళ్ వన్నూరుస్వామి పాల్గొన్నారు.

పోలీస్‌సేవాపథకం అందుకున్న జమేదార్

బొమ్మనహాళ్, ఆగస్టు 15 ప్రభాతవార్త

పోలీస్‌సేవా పథకం అందుకుంటున్న శ్రీనివాసులు

మండల పరిధిలోని పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న జమేదార్ శ్రీనివాసులుకు జిల్లా కేంద్రంలో మంత్రి చేతులు మీదుగా పోలీస్‌సేవా పథకం అందజేసినట్లు ఎస్ఐ శివ తెలిపారు. అనంతరం ప్రభుత్వ కార్యాల యంలో పనిచేస్తున్న విద్యుత్‌సిబ్బంది ఎల్ఎం చిదానంద, జెఎల్ఎం రామాంజినేయులు జెఎల్ఎన్ వన్నేష్, మండల సర్వేయర్ రవితేజ, జూనియర్ సర్వేయర్ ఆనంద్ నాయక్, సచివాలయ ఏఎన్ఎం విజయ లక్ష్మిలకు జిల్లాకేంద్రంలో ప్రశంసా పత్రాలు అందుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. వీరందరికీ ప్రభుత్వం గుర్తించి అవార్డులు ఇవ్వడం సంతోషదాయకంగా ఉందని, అలాగే వారిపై బాధ్యతలు కూడా పెరిగాయని అధికారులు అన్నారు.

క్యాంపస్ సెలక్షన్‌లో 40 మంది ఎంపిక

అగళి, ఆగస్టు 15 ప్రభాతవార్త

అగళి కెజిఎ గుప్తా డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవం రోజు బెంగుళూరు ఐసిఐసిఐ బ్యాంకు వారు నిర్వహించిన ఉద్యోగుల ఎంపిక కార్యక్రమంలో వందలాది మంది నిరుద్యోగులు హాజరయ్యారని ప్రిన్సిపాల్ రఘురామ్ తెలిపారు. ఇంటర్మీడియెట్ డిగ్రీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన నిరుద్యోగులు ఈ సెలక్షన్ కార్యక్రమానికి హాజరవగా సర్టిఫికెట్లను పరిశీలించి నిరుద్యోగుల ప్రతిభను అంచనా వేసి 40 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రఘురామ్ తెలిపారు.

ఉద్యోగులకు ప్రతిభా పురస్కారాలు అందజేత

మంత్రి చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న చంద్రశేఖర్

ప్రతిభా పురస్కారాన్ని అందుకుంటున్న నాగేంద్రప్రసాద్

గుత్తి, ఆగస్టు 15 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీలో వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న పలువురు ఉద్యోగుల అంకిత భావం గుర్తించి వారికి ప్రభుత్వం ప్రతిభా పురస్కారం ప్రకటించింది. ఈ సందర్భంగా 12వవార్డు అడ్మినిస్ట్రేషన్ అధికారిగా విధులు నిర్వహించే చంద్రశేఖర్ జిల్లా కేంద్రంలో ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అదేవిధంగా ఆయా వార్డు సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులు కిరణ్, ఆదిశేషయ్య, అనిల్ కుమార్‌లకు ప్రతిభా పురస్కారాలు దక్కాయి. ట్రాన్స్‌కో గుత్తి గ్రామీణ ఇన్ స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న నాగేంద్ర ప్రసాద్‌కు ప్రతిభా పురస్కారాన్ని సూపరిం టెండెంట్ ఇంజనీర్ నాగరాజు అందచేశారు. ఈయన మూడవ దఫా ప్రతిభా పురస్కారం అందుకోవడం విశేషం. అదేవిధంగా ఎఎల్ఎం నాగేంద్ర, జెఎల్ఎం హరి, నాసీర్‌హుసేన్, సుబ్రమణ్యంలకు పురస్కారాలు దక్కాయి. సెబ్ కార్యాలయంలో పనిచేస్తున్న కానిస్టేబుల్ మల్లికార్జునకు ప్రతిభా పురస్కారం దక్కింది. కాగా వీరిని ఆయా శాఖల తోటి సిబ్బంది అభినందించారు. దీంతో తమ బాధ్యత మరింత పెరిగిందని పురస్కార గ్రహీతలు పేర్కొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య వజ్రోత్సవ దినోత్సవ వేడుకలు

గాంధీ విగ్రహం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్, మాజీ ఎమ్మెల్యేలు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

తహశీల్దార్ పతాకావిష్కరణ దృశ్యం

గుత్తి, ఆగస్టు 15 ప్రభాతవార్త

గుత్తి మున్సిపల్, గ్రామీణ ప్రాంతాల్లో సోమవారం 76వ స్వాతంత్ర్య వజ్రోత్సవ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వాడ వాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ష్టాత్మకంగా తీసుకోవడంతో అడుగడుగనా త్రివర్ణపతాకాలు రెపరెపలాడాయి. స్థానిక గాంధీచౌక్ వద్ద మున్సిపల్‌చైర్‌పర్సన్ వనూర్నీబీ, మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌గుప్తాలు త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ వనూర్నీబీ, కమీషనర్ గంగిరెడ్డి పతాకావిష్కరణ గావించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మహబూబ్‌బాష, అదేవిధంగా బిసి కాలనీలోని మదరసాలో తహశీల్దార్ జాతీక పతాకాన్ని ఎగురవేశారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శ్రీనివాసులు, పోలీసు స్టేషన్‌లో అర్బన్ సిఐ వెంకటరామిరెడ్డి, ఎక్సైజ్ స్టేషన్‌లో సిఐ వరలక్ష్మి, వ్యవసాయ కార్యాలయంలో ఎడిఎ నారాయణనాయక్, ఎఒ ముస్తాక్‌అహమ్మద్, రైల్వే డీజిలోషెడ్‌లో సీనియర్ డిఎంఇ రమేష్, ఆర్‌అండ్‌బిలో డిఇ శ్రీధర్‌రెడ్డి, సఫాబైతుల్‌మాల్ మదరసా, బిలాల్ మసీద్‌లో మౌలానా అబ్దుల్‌హక్, అదేవిధంగా ఇంజనీరింగ్ కళాశాలలో వికె పద్మావతి, కోర్టు ప్రాంగణంలో ఎడిజె కపర్ది, ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో డిఇఇ రాజ్‌కుమార్, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఎడిఇ మధుసూదన్‌రెడ్డి, ఎఒ కుమార్, అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో పతాకాన్ని ఎగురవేశారు. కేంద్ర రైల్వే విద్యాల యంలో ప్రిన్సిపాల్ భారతీదేవి పతాకావిష్కరణ గావించగా చిన్నారులు ప్రదర్శించిన స్వాతంత్ర్య సమరయోధుల ఆహార్యం అలరించింది. పెన్సనర్ల సంఘం కార్యాలయంలో అధ్యక్షులు అబూబకర్, జెకెసీమాత ఆలయంలో ధర్మకర్త సురేష్‌రావు, శ్రీసాయి కళాశాలలో జయరంగారెడ్డి, కాంతారెడ్డిలు పాతాకాన్ని ఆవిష్కరించారు. పద్మవాణి హైస్కూల్, శ్రీసాయిచైతన్య హైస్కూల్, సాయి జూనియర్ కళాశాలతో పాటు సిపిఐ, బిజెపి కార్యకర్తలు పతాకాలు చేతబూని ప్రదర్శనలు చేస్తూ భారత్‌మాతాకీజై అంటూ నినాదాలు చేశారు. అలాగే వార్డు, గ్రామ సచివాలయాల్లో కౌన్సిలర్లు, సర్పంచులు పతాకావిష్కరణ గావించారు.

పూర్వ విద్యార్థుల అపూర్వకలయిక

గుంతకల్లు టౌన్, ఆగస్టు 15 ప్రభాతవార్త

స్థానిక ఎసిఎస్ మిల్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల 1993-94 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. తాము చదువుకున్న పాఠశాలలో 25 సంవత్సరాల తరువాత కుటుంబ సభ్యులతో కలుసుకోవడంతో పాటు ఒకరికొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ సొంత ఖర్చుతో పాఠశాలకు పెయింటింగ్ వేయించి పాఠశాల చుట్టుపక్కల ముళ్లకంపలను తొలగించారు. ముఖ్య అతిథులుగా హాజరైన తహశీల్దార్ రామును సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఎస్.వెంక టేశ్వర్లు, గంగమ్మ, వసుంధర ప్రియదర్శిని, పుష్పావతి, కెసి మహానందేశ్వర్‌రెడ్డి, నరసింహారావు, పుల్లారెడ్డి, పుల్లన్న, రామచంద్ర, ప్రధానోపాధ్యా యురాలు ప్రమీల పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

విద్యార్థులకు లంచ్‌బాక్స్‌లు వితరణ

విద్యార్థులతో తహశీల్దార్ రాము

గుంతకల్లు టౌన్, ఆగస్టు 15 ప్రభాతవార్త

స్థానిక ఎసిఎస్ స్పిన్నింగ్‌మిల్ ప్రభుత్వ పాఠశాలలోని 250 మంది విద్యార్థులకు తహశీల్దార్ రాము లంచ్‌బాక్స్‌లు, వాటర్‌బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు భవిష్యత్తులో కంప్యూటర్ విద్య అందించేందుకు కృషి చేస్తామన్నారు. తహశీల్దార్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నిర్మలారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎవరి బలిదానాలతో స్వాతంత్ర్యం సిద్ధించిందో గుర్తుంచుకోవాలి

-స్వగ్రామంలో పెద్దకౌకుంట్లలో స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

ఉరవకొండ, ఆగస్టు 15 ప్రభాతవార్త

జాతీయ జండాను ఎగువేస్తున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

ఎవరి బలిదానాలతో స్వాతంత్ర్యం సిద్ధించిందో నేడు స్వేచ్ఛా వాయువులు పీల్చుతున్నామో వారి బలిదానాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని తన స్వగ్రామమైన పెద్ద కౌకుంట్లలో సోమ వారం జరిగిన 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. స్థానిక పీహెచ్‌సీతోపాటు జెడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ జండాను ఎగురవేసిన ఆయన పాఠ శాల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు పంపిణీచేసి వారితో కలిసి నేలపై కూర్చొని కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట సమయంలో నేడు మాదిరిగా మీడియా, సామాజిక మాధ్యమాలు లేవని దీని కారణంగా స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి అమరులైన ఎందరో వీరులు చరిత్రకు అందకుండా పోయారన్నారు. చంద్రశేఖర్ ఆజాద్‌తో మోదలు అల్లూరి సీతారామరాజు వరకు ఒక్కొక్కరు ఒక్కో పంతాలో పోరాడారన్నారు. గాంధీజీ శాంతి తత్వాన్ని ప్రభోదిస్తే నేతాజీ సుభాష్‌చంద్రబోస్ తిరుగుబాటు తత్వంతోనే స్వాతంత్ర్యమని పోరాడారన్నారు. భావాలు, పోరాట పంతా వేరైనా స్వాతంత్ర్యం అనే కాంక్ష ఒక్కటే అందరినీ ముందుకు నడిపించిందన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశం మొత్తం వందేమాతరం నినాదంతో కదలిందని దేశం మొత్తం రెండు తరాలు త్యాగం చేస్తే నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నామని మహనీయుల త్యాగాలకు మనం న్యాయం చేస్తున్నామా అని ప్రతిఒక్కరూ ఆలోచించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అంజలి, ఎంపీటీసీలు దేవరాజు, శ్రీనివాసులు, పీహెచ్‌సీ వైద్యాధికారి పి.రంజిత్‌కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు

-వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జండా

-జండాలు ఎగురవేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు

ఉరవకొండ రెవిన్యూ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న డిప్యూటీ తహశీల్దార్ టి.గురుప్రసాద్

విపత్తు నిర్వహణ, అగ్నిమాపక కేంద్రంలో జండా ఎగురవేస్తున్న ఏడీఎఫ్ఓ నాగలింగయ్య

మండల పరిషత్‌వద్ద గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ, అధికారులు

ఉరవకొండ, ఆగస్టు 15 ప్రభాతవార్త

వజ్రోత్సవాలవేళ వాడవాడలా మువ్వన్నెల జండా రెపరెపలాడింది. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ భాగంగా 76వ స్వాతంత్ర్య దిన

03ATP15.qxd:03ATP15.qxd 16/08/22 11:48 PM Page 1

ఎస్కేయూలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఎస్కేయూ, ఆగస్టు 15 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని స్టేడియంలో 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య మావిరెడ్డి రామకృష్ణారెడ్డి విచ్చేసి కార్యక్రమానికి అధ్య క్షత వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని రామ కృష్ణారెడ్డి ప్రతి ఒక్కరూ దేశ భక్తిని పెంపొందించుకోవాలని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన ఆజాదికా అమృత్ మహోత్సవ్ గురించి క్లుప్తంగా వివరించారు. అదే విధంగా యూనివర్సిటీ విసిగా తాను చార్జ్ తీసుకున్న సమ యం నుంచి చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరిం చారు. ఈ సందర్భంగా అనంతపురంలో కెఎస్ఎన్ డిగ్రీ కాలేజీలో చదువు తున్న కురుబ మహి చందనను సన్మానించడం జరిగింది. ఈమె 26 జనవరి 2022 జరిగిన డిగ్రీలో జరిగిన నేషనల్ రిపబ్లిక్ పెరేడ్‌లోపాల్గొన్న కారణంగా ఈమెను సన్మానించడం జరిగింది. అలాగే కెఎస్ఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శంకరయ్య, తన కళాశాలకు న్యాక్ గుర్తింపు లభించడానికి శంకరయ్య కృషికి గుర్తుగా సాన్మనించారు. చివరగా ఎస్ఎ రైటింగ్, క్విజ్ ఆర్ట్స్‌లలో గెలుపొ ందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమ తులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం, శాంతి కపో తలు ఎగురవేయడం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్యమల్లికార్జునరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య లక్ష్మయ్య, ఇసి మెంబ ర్స్, వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్, డీన్స్, బోధన, బోధనేతర సిబ్బంది, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు, పిఆర్ఓ డా.కె.రామగోపాల్ పాల్గొన్నారు.

జాతీయ జెండాను ఎగురవేస్తున్న విసి రామకృష్ణారెడ్డి

శాంతికి చిహ్నంగా పావురాలను ఎగురవేస్తున్న విసి

నార్పల మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నార్పల, ఆగస్టు 15 ప్రభాతవార్త

దేశ 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నార్పల మండల కేంద్రంలోని ఎంపిపి కార్యాలయంలో మండల అధ్య క్షులు నాగేశ్వరరావు, ఎంపిడిఓ దివాకర్, జడ్పిటిసి నాగరత్నమ్మ, పలువురు ఎంపిటిసిలుసర్పంచు సుప్రియ తదితరులు పాల్గొని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ.. దేశ ప్రజ లందరూ 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకోవడం దేశ ప్రజల ందరికీ నూతన ఉత్తేజాన్ని కలిగించిందన్నారు. ప్రజలందరూ 75వ వజ్రో త్సవ వేడుకలను ఘనంగా ముగించుకుని 76 సంవత్సరంలోకి అడుగు పెట్టామన్నారు. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా దేశ ప్రజలందరూ అభివృద్ధి కార్యక్రమాలలో భారత ప్రభుత్వానికి తమ వంతు సేవలందించడానికి ఉద్బుతులు కావాలని అన్నారు. నార్పల మండలంలో ప్రజా ప్రతినిధులు ఈ దిశగా అడుగులు వేస్తున్నారని, తమ ప్రభుత్వం తమకు అండదండలు అందిస్తోందన్నారు. అలాగే మండల రెవెన్యూ ఆఫీసులో పోలీస్‌స్టేషన్‌లో నార్పల జూనియర్ కళాశాలలో, ప్రతి ప్రభుత్వ ఆఫీసుల్లో ఘనంగా 75వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. మువ్వన్నెల జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

ఎంపిడిఓ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎంపిపి నాగేశ్వరరావు

అనంత లక్ష్మి ఇంటర్నేషనల్ పాఠశాలలో అంబరాన్నంటిన స్వాతంత్ర్య సంబరాలు

ఎస్కేయూ, ఆగస్టు 15 ప్రభాతవార్త

అనంతపురంలోని ఇటుకలపల్లి సమీపంలోని శ్రీఅనంత లక్ష్మి ఇంటర్నేషనల్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల వ్యవస్థాపకులు, చైర్మన్ అనంత రాముడు విచ్చేసి, గౌరవవందనం స్వీకరించి పతాకావిష్కరణ గావించారు. తరువాత జాతీయ గీతాన్ని ఆలపించిన అనంతరం పిల్లలకు స్వాతంత్ర్య ఫలాలను గురించి వివరిచారు. భవిష్యత్తులో మీరు కూడా ఉత్తమ విద్యార్థులుగా ఈ పాఠశాల స్థాయి నుంచి అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ప్రముఖ పారిశ్రామిక వేత్త మహేష్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో మీరు కూడా మంచి నాయకు లుగా ఎదగడానికి ఈ పాఠశాలే మీకు పునాది అని వివరించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. తదుపరి విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సిఏఓ, నరసింహారావు, ప్రధానోపాధ్యాయురాలు నలిన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

శ్రీచైతన్య సిఅండ్ఎంబ్యాచ్ క్యాంపస్‌లో 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 15 ప్రభాతవార్త

.స్థానిక కమ్మభవన్ సమీపం లోని శ్రీ చైతన్య సి అండ్ ఎం బ్యాచ్ డే స్కాలర్ క్యాంపస్‌లో 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ఎజిఎం సుబ్బారెడ్డి హాజరై పతాకావిష్కరణ గావించి చిన్నారులకు స్వాతంత్ర్యం గురించి తెలియజే శారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథ్, అకడమిక్ కోఆర్డినేటర్స్ రాధాకృష్ణ నాయుడు, తిరుమలేష్‌రెడ్డి, శ్రీనివాసులు, డీన్‌లు శ్రీనివాసరెడ్డి, సిరాజుద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జెండాను ఆవిష్కరిస్తున్న ఎజిఎం సుబ్బారెడ్డి

ఘనంగా భారత స్వాతంత్ర్యోద్యమ జెండా ఆవిష్కరణ

అనంతపురం అర్బన్, ఆగస్టు 15 ప్రభాతవార్త

76వ స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకుని సోమ వారం టవర్‌క్లాక్ సమీపంలో సిఎ ిఎం, సిపిఐ పార్టీల ఆధ్వ ర్యంలో జాతీయ జెండాను ఆవి ష్కరణ చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమర యోధుడు కమ్యునిస్టు నాయకుడైన ఐదు కళ్ల సదాశివన్ వారసుడు అయిన ప్రముఖ లాయర్ ఐదు కల్లు రవి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సంద ర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, సిపిఐ రాష్ట్ర నాయకులు జగదీష్‌లు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో కమ్యునిస్టుల పాత్ర ఎనలేనిదని వారి త్యాగం అసమానమైనదని కమ్యునిస్టుల జీవితాలు తునప్రాయంగా భావించి స్వాతంత్ర్య ఉద్యమంలో అనేక మంది నాయకులు తమ ప్రాణాలను విడిచారని ఈ సందర్భంగా కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో 1927 తర్వాత అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన కమ్యునిస్టులు విరోచితమైన పోరాటాలు చేశారని తెలిపారు. మొదటిసారిగా భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని కమ్యునిస్టులు పిలుపు ఇవ్వడంతో బ్రిటీష్ ప్రభుత్వం కమ్యునిస్టు పార్టీలపైన కమ్యునిస్టు నాయకులపైన తీవ్రమైన నిర్బంధాలను ప్రయోగించిన, ప్రజల కోసం భారతదేశ స్వాతంత్ర్యం కోసం నాయకులు వెనుకడుగు వేయక ముందుండి పోరాడినారని తెలిపారు. ఈ కార్యక్రమంలోసిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఎం నగర కార్యదర్శి రామిెండ్డి, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బాల రంగయ్య, నాగేంద్రకుమార్, వెంకట నారాయణ, ప్రకాష్, ప్రసాదు, రాజు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, రమణయ్య, పద్మావతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సిపిఎం, సిపిఐ పార్టీల నేతలు

మహనీయులు ఆశయాలను కొనసాగిస్తాం
మండల పరిషత్ అధికారి,ఎంపిపి,వైఎస్ ఎంపిపి.

అనంతపురం రూరల్,ఆగస్టు15ప్రభాతవార్త:

భారతదేశానికి స్వాతంత్రం తీసుకవచ్చిన మహనీయులు ఆశయాలను కొనసాగిస్తామని అనంత రూరల్ ఎంపిపి గుజ్జల వరలక్ష్మి ఈశ్వరయ్య, మండల పరిషత్‌అధికారివెంకటచలపతి, వైఎస్ఎంపిపిచియ్యేడు కృష్ణారెడ్డిపేర్కొన్నారు.సోమవారం అనంత రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ్జముందుగా మహనీయులు చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించి,జాతీయ జెండాను ఎగరవేశారు.

తేదేపా కార్యాలయంలో ఘనంగా 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

అనంతపురం అర్బన్, ఆగస్టు 15 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా తేదేపా పార్లమెంటరీ కార్యాలయంలో సోమవారం 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహజచారు. మొదట పార్టీ కార్యాలయంలో టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షులు, మాజీ ఎడిసిసి బ్యాంకు అధ్యక్షులు సరిపూటి సూర్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోజుమనం అన్ని రకాల హక్కులు అనుభవిస్తున్నామంటే దానికి కారణం ఎంతో మంది మహానుభావులు, దేశ స్వాతంత్ర్య సమరయోధులు, దేశ నాయకుల పోరాటాల ఫలితమే అని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో అధికారప్రతినిధులు సరిపూటి రమణ, నారాయ ణస్వామియాదవ ; తెలుగు యువత అధ్యక్షులు శివ, తేదేపా నగర అధ్యక్షులు మారుతికుమార్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసనాయుడు, అధికార ప్రతినిధి సిరిశాల రాంబాబు, నగర బిసి అధ్యక్షుడు గోపాల్‌గౌడ్, అనంతపు రం నగర మైనార్టీ అధ్యక్షుడు జెఎం బాషా, బిసి సెల్ అధ్యక్షులు లక్ష్మినర సింహా, సరివాటి వన్నూరు, నాగన్న, శ్రీనివాస్‌చౌదరి, నాగరాజు, జిల్లాప్ర ధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, గంగవరం బుజ్జి, మహిళా నాయ కురాలు విజయ శ్రీరెడ్డ, స్వప్న, కాంతదేవి, హసీనా, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాను ఆవిష్కరించిన టీడీపీ నేతలు

బేడబుడగ జంగాలను విస్మరిస్తున్న కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు
- ఆవేదన వ్యక్తం చేసిన టిఎన్‌టియుసి జిల్లాఉపాధ్యక్షులు వన్నూరు

అనంతపురం అర్బన్, ఆగస్టు 15 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బేడబుడగ జంగాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించడంపై టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షుడు వన్నూరు ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న ఇంత వరకు బేడ బుడగ జంగాల కుటుంబాలకు ఎలాంటి గుర్తింపు లేకపోవడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ధ్వజమెత్తారు. అప్పటి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో బేడబుడగ జంగాలకు అన్ని విధాలుగా ఆదుకుంటామని కుల సర్టిఫికెట్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరించారన్నారు. అనంతరం 75వ ఆజాదికా అమృత్ మహోత్సవం సందర్భంగా హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలోజాతీయ జెండాలతో ప్రదర్శించారు.

కార్యక్రమంలో బేడబుడగ జంగాల జిల్లా ఉపాధ్యక్షులు వన్నూరు

డిస్ట్రిక్ట్ ఫాస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు

అనంతపురం అర్బన్, ఆగస్టు 15 ప్రభాతవార్త

అనంతపురం డిస్ట్రిక్ట్ ఫాస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ కార్యాలయంలో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా అధ్యక్షులు రెవరెడ్డి నెహెన్యా నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా స్వాత ంత్రం గురించి పలు విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రెవ పి.మార్క్, కార్యదర్శి రెవ జిఆర్ ఆనంద్, జాయింట్ కార్యదర్శి రెవ వి.మనష్షే, సభ్యులు రెవ ఆర్ జీవప్రకాష్, పాస్టర్ ఎం.శాంత వర్దన్, పాస్టర్ ఎం.రూఫస్ పాల్గొన్నారు.

జెండాకు వందనం చేస్తున్న ఫాస్టర్లు

అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఎస్పీ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 15 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం 76 వ స్వాతంత్ర్య దినోత్సవ వేఉడ కలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ పక్కీ రప్ప, అదనపు ఎస్పీ నాగేంద్రుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభా కాంక్షలు తెలియ జేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన, పోరాడిన త్యాగ ధనులను అదనపు ఎస్పీ ఈ సందర్భ ంగా గుర్తు చేశారు. ఈ కార్య క్రమంలో అదనపు ఏఆర్ ఎస్పీ హనుమంతు, డిసీఆర్బి సిఐ విశ్వనాథ చౌదరి, ఆర్.ఐ. హరికృష్ణ, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జెండాకు వందనం చేస్తున్న ఎస్పీ, అదనపు ఎస్పీలు, పోలీసు సిబ్బంది

గుమ్మేపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

శింగనమల, ఆగస్టు 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామ పంచాయితీలో గ్రామ సర్పంచు డేగల లలితమ్మ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో 76వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనం తరం సర్పంచు డేగల లలితమ్మ మాట్లాడుతూ.. గ్రామ పంచాయితీలో స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోవడం శుభ పరిణామం అని, గ్రామంలోనిఎంపిపి పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు పంపి ణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, స్కూల్ కమిటీచైర్మన్ నల్లప్ప, ఉపసర్పంచు భీమారెడ్డి, ప్రదానోపాధ్యాయులు కులశేఖర్‌రెడ్డి, లింగేశ్వరి, ప్రభాకర్‌రెడ్డి, రవికుమార్‌గౌస్, పీరా, సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శి నాగరాజు, పవన్‌కుమార్, ఓబిరెడ్డి, విజయలక్ష్మి, నవీన్, నల్లప్ప, అరుణ్‌చాందు, కృష్ణ మూర్తి మల్లికార్జున, విజయ్‌కుమార్, బాలరెడ్డి, రామాంజినేయులు నల్లప్ప, ఓబులపతి, లక్ష్మయ్య, లక్ష్మిరెడ్డి, రాజన్న డిష్ ఆదినారాయణ, కోయగూర పెద్దన్న, తరిమెల చిరంజీవి, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- మండలంలో వైభవంగా స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు

పామిడి, ఆగస్టు 15 ప్రభాతవార్త

వివిద కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సోమవారం 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఎక్కడచూసినా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పలువురు విద్యార్థినీ, విద్యార్థులు చిన్నపాటి త్రివర్ణ పథాకాన్ని తమ తమ ముఖాలు, గుండెలపై ఉంచుకొని దేశంపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో సిఐ ఈరన్న, ఎస్ఐ చాంద్‌బాషా, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సునీతాబాయి, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మినారాయణరెడ్డి, ఎంపిడిఓ కార్యాలయంలో ఎపిపి భోగాతి మురళీమోహన్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యురాలు లావనూరు శోభారాణి, ఎంపిడిఓ ప్రభాకర్, ఈఓఆర్‌డి శశికళ, వైసీపీ ముఖ్యనేత లావనూరు మధుసూదన్‌రెడ్డి, ఎంఆర్‌సిలో ఎంఈఓ జయానాయక్, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు ఎల్లప్ప, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ లీనా వసుంధర, ట్రాన్స్-కో కార్యాలయంలో ఏఈ మధుసూదన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఎస్ఓ సౌభాగ్యలక్ష్మి, జూనియర్ కళాశాలలో ప్రిన్సిఫల్ సుభద్రమ్మ, అధ్యాపకుడు నారాయణరెడ్డి, పట్టణ శివారు ప్రాంతంలోని మధరసాలో రాష్ట్ర ఉర్దూ ఆకాడమీ చైర్మెన్ నధీమ్ అహమ్మద్, ఖిల్లా మసీద్ ముతవల్లి బి.కే.రహీమ్, మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, కార్యదర్శులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల మల్లికార్జున, బిఎస్సీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబుళేసు, బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు బుజ్జిబాబు, ఎస్సీ, ఎస్టీ ప్రజా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రాచేపల్లి శ్రీనివాసులు, సమాచారహక్కు చట్టం ఐక్యవేధిక జిల్లా కార్యదర్శి ప్రసాద్, సేఫ్టీ డ్రైవర్స్ అసోషియేషన్ నాయకులు పీటర్ విజయ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించి కేక్‌ను కట్‌చేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుక లను జరుపుకున్నారు. టిడిపి రైతుసంఘం పార్లమెంట్ అధ్యక్షులు ఎం.హెచ్. లక్ష్మి నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు పట్టణంలోని మహనీయుల విగ్రహాలకు పూలమాలలతో నివాళులు అర్పి స్తూ వారి ఆశయాలకు అనుగు ణంగా ముందుకెళ్ళాల్సిన అవ సరం ఎంతైనావుందని అభిప్రాయపడ్డారు. 5వ వార్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ంపురుషోత్తం బాబు, ఉపాధ్యా యులు ఎల్లప్ప, రామ్మోహన్, ప్రైవేట్ పాఠశాలలైన శ్రీ చైతన్యలో సీఈఓ సంతో ష్‌రెడ్డి, డైరెక్టర్ రమణారెడ్డి, శ్రీ నలందలో డైరెక్టర్ రవి, క్రిష్ణవేణిలో మల్లిఖా ర్జునరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు పట్టణంలో ర్యాలీని చేపట్టి అంబే ద్కర్ సర్కిల్ నందు మానవహారంగా ఏర్పడి భారత దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధిం చిన మహనీయుల సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఆయాపా ఠశాల ల్లో చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆలపించిన గేయాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ప్రతిఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని తెలియజేస్తూ దేశానికి స్వాతంత్ర్యం సాదించిన మహనీయుల సేవలను కొనియాడారు. తోటివారికి సహాయపడే గుణాన్ని ప్రతిఒక్కరూ అలవర్చుకొని ముందుకు సాగినప్పుడే మానవజన్మ దన్యమవుతుందని, యువత, విద్యార్థులు ఒక ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు సాగుతూ దేశాభివృద్ధికి తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఉర్దూ ఆకాడమీ చైర్మెన్ నధీమ్ అహమ్మద్.

ఎందరో మహానుభావుల త్యాగఫలమే స్వాతంత్ర్యం
- ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మీసత్యనారాయణరెడ్డి

రాప్తాడు, ఆగస్టు 15 (ప్రభాతవార్త)

75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాప్తాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం, వైసీపీ కార్యాలయం, ఏంపీ మోడల్ స్కూల్ నందు జాతీయ జెండా వందనానికి ముఖ్య అతిథిగా రాప్తాడు ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మీ సత్యనారాయణరెడ్డి హాజరై జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. భార తదేశాన్ని బ్రిటిష్ వారు క్రమక్రమంగా ఆక్రమించుకుంటూ దేశంలోని చాలా భాగాన్ని తమ పరిపాలన కిందకు కొన్ని రాజ్యాలను తమ ప్రభావం క్రిందకు తీసుకోచ్చారన్నారు. 19 వ శతాబ్ది తొలినాటికి వారి ఆధిపత్యం పూర్తిగా సిర్థపడిపోయిందన్నారు. 1958 వరకు భారత దేశ సార్వభౌమునిగా మొఘల్ పరిపా లకులే ఉన్నా 19వ శతాబ్ది తొలినాళ్ళ నుంచే వారి ప్రభావం తగ్గుతూ వచ్చింది. చివరకు 1857లో బ్రిటిష్ రాణి భారత సామ్రాజ్యఆధినేత్రి అయ్యాక దేశం బ్రిటిష్ పాలన కిందకు ఇచ్చిందన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేందుకు జరిగిన అనేక పోరాటాల్లో ఎందరో జైలు పాలు అయ్యారన్నారు. వీరుల పోరాట త్యాగ ఫలితమే 1947 ఆగస్టు 14న ఆర్థరాత్రి సమయంలో భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 వ స్వాతం త్ర్యదినోత్సంతో భారతవాణి పులకించి పోయిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిర ంగ కార్యక్రమంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురతోందన్నారు. రాజకీయ నాయకుల నుంచి సామాన్య ప్రజల వరకు ప్రతి ఒక్కరూ ఇళ్లపై జాతీయ జెండాను ఎగరవేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశించడం జ రిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ అభివృద్ధి పరంగా ముందుకు తీసుకెళ్తూన్నారని ..అలాగే రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నియోకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తు న్నారన్నారు. అనంతరం ఏపి మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్య క్రమంలో వైస్ ఎంపీపీ-1 బోయ రామాంజినేయులు, వైస్ ఎంపీపీ-2 వరలక్ష్మీ, రవి మండల కన్వీనర్ జూటూరు శేఖర్, ఎంపీడీవో సాల్మాన్‌రాజు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ

రెపరెపలాడిన జాతీయ జెండా
సచివాలయాలో అత్యంత వైభవంగా 75వ స్వాతంత్ర్యం వేడుకలు

ఆత్మకూరు, ఆగష్టు 15 ప్రభాతవార్త

75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలోని వాడవాడల జాతీయజెండా పతా కాన్ని ఆవిష్కారించి,గౌరవ వంద నం సమర్పించారు. మండల తహశీల్దార్ నాగ భూషణ, యంపిడిఓ, పోలీసు స్టేషన్, ఆయా కార్యాలయా లల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామాల్లో ఉన్న సచివాలయాల్లో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యమంలో స్వాతంత్ర్య వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. జాతీయజెండాను ఎగురవేసిన తర్వాత స్వాతంత్ర సమరయోధుల గురించి,వారి త్యాగాలను కొని యాడారు. హోళి స్పిరిట్ స్కూల్‌ల్లో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్ర మాలు,దేశభక్తి గీతాలు పలువుని ఆకట్టుకు న్నాయి.ప్రభుత్వ హైస్కూలుల్లో 10వ తరగతిలో మంచి మార్కలు సాధించిన పల్లవి, ఆయేషా భాను, సుజన దీప్తి,లకు బయాలజీ ఉపాధ్యరాలు శ్రీదేవి ఒక్కొక్క విద్యార్థికి 5 వేలు నగదు బహుమతిగా అంద జేశారు. అమృత సరోవర్‌లో భాగంగా పి.యాలేరులో సర్పంచ్ ఆరోగ్యంరెడ్డి, ఆత్మకూరులో యంపిపి హేమలత, వైస్,యంపిపి నీలమ ,సర్పంచ్ వరలక్ష్మి, నీటికుంటల వద్ద జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఉపాధిహమీ సిబ్బంది,పంచాయితీ కార్యదర్శిలు, తదితరలు పాల్గోన్నారు.

సచివాలయాలో ఎగురవేసిన జాతీయజెండా

:నియోజక అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి
- జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రవికుమార్ నాయక్

శింగనమల, ఆగస్టు 15 ప్రభాతవార్త

నియోజక అభివృద్ధికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చేస్తున్న కృషి ఎనలేనిదని వైఎస్ఆర్‌సిపి ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రవికుమార్ నాయక్ పేర్కొన్నారు. 76వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన ఎమ్మెల్యేను కలిసి పూల బొకేను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చినా నియోజకవర్గం అభివృ

06ATP15.qxd:06ATP15.qxd 16/08/22 11:46 PM Page 1

సమిష్టికృషితో జిల్లాను అగ్రభాగాన నిలుపుదాం

- పేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తాం - స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి గుమ్మనూరు జయరాం

సందేశం వినిపిస్తున్న మంత్రి గుమ్మనూరు జయరాం

శ్రీసత్యసాయి జిల్లా, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి:

రాష్ట్రంలో శ్రీసత్యసాయి జిల్లాను అన్ని రంగాలలో అగ్రభాగాన నిలిపేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని కార్మిక, ఉపాధి, శిక్షణా శాఖా మాత్యులు గుమ్మనూరు జయరాం కోరారు. సోమవారం శిరసాని హిల్స్ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో మంత్రి గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలకు తన సందేశం వినిపిస్తూ ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ ఫలాలుఅర్హులైన నిరుపేదలందరికీ పారదర్శకంగా అందించాలన్నారు. సమరయోధుల పోరాట త్యాగఫలమే నేటి మన స్వాతంత్ర్యమన్నారు. మంత్రి సందేశంలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. నూతన శ్రీసత్యసాయి జిల్లాలో 6.80 లక్షల హెక్టార్ల సాధారణ విస్తీర్ణానికి గాను ఇప్పటి వరకు 2 లక్షలకుపైగా సాగు అయ్యిందన్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా, పిఎం కిసాన్, పథకాల క్రింద 10 విడుతలకుగాను 10 లక్షల 68 వేల 476 రైతు కుటుంబాలకు రూ.1280 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. జిల్లాలో 416 రైతు భరోసా కేంద్రాల నుండి 97 వేల క్వింటాళ్ళ వేరుశనగ విత్తనాలను 40 శాతం రాయితీతో రైతులకు అందిచామన్నారు. 5 లక్షల 96 మంది రైతులకు రూ.665.27 కోట్ల బీమాను అందించడం జరిగిందన్నారు. లక్షా 29 వేల 667 మంది వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు 9 గంటల విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేస్తూ రూ.580.91 కోట్ల సబ్సిడీని అందించడం జరిగిందన్నారు. అదే విధంగా ఉద్యాన అభివృద్ధి, బిందు వ్యవసాయం, పట్టు పరిశ్రమ అభివృద్ధి, జగనన్న పాలవెల్లువ, జలకళ, వైఎస్ఆర్ పింఛన్ కానుక, మత్స్య కారుల అభివృద్ధి, వైఎస్ఆర్ చేయూత, జగనన్న తోడు, స్వయం సహాయ సంఘాల బ్యాంకులింకేజీ స్కీం, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ బీమా, వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ, వైఎస్ఆర్ కంటి వెలుగు, అమ్మ ఒడి, మనబడి నాడు-నేడు కార్యక్రమం, జగనన్న విద్యాకానుక, జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం, వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, మరియు భూ రక్ష, ఇరిగేషన్, గ్రామ మరియు వార్డు సచివాలయాలు, జిల్లా నీటియాజమాన్య సంస్థల ద్వారా లబ్ధిదారులకు చేకూరిన సంక్షేమ ఫలాలను సవివరంగా వివరించారు. బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ సంక్షేమ శాఖల ద్వారా లబ్ధిపొందిన వారి వివరాలను వివరించారు. జగనన్న చేదోడు, వైఎస్ఆర్ కాపునేస్తం, మహిళా శిశుసంక్షేమ, వైఎస్ఆర్ వాహనమిత్ర, వైఎస్ఆర్ నేతన్న నేస్తం, ఈబిసి నేస్తం, స్వయం ఉపాధి పథకం, పరిశ్రమలు, పంచాయతీరాజ్, రోడ్లు, భవనాలు, అమృత్ పథకం, జలజీవన్ మిషన్, ప్రధాన మంత్రి గరీబ్ అన్నయోజన పథకం,జగనన్న పచ్చతోరణం, వంటి సంక్షేమ పథకాలకు జిల్లాకు అందించిన లబ్ధిదారుల వివరాలు, మరియు వేలాది కోట్ల రూపాయలను జిల్లాకు అందించిన విషయాన్ని ఆయన వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పందన కార్యక్రమం క్రింద 5,751 అర్జీలు రాగా, అందులో5,284 అర్జీలను పరిష్కరించడం జరిగిందన్నారు. జిల్లా అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న పార్లమెంట్ సభ్యులకు, శాసన మండలి, శాసన సభ్యులకు, ఇతర ప్రజా ప్రతినిధులకు, జిల్లా యంత్రాంగానికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, ఎస్‌పి రాహుల్ దేవ్ సింగ్, ఎఎస్‌పి రామకృష్ణ ప్రసాద్, హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్, మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పి.వి.సిద్ధారెడ్డి, కియా కార్ల కంపెనీ ప్రతినిధులు, పెనుకొండ సబ్ కలెక్టర్‌నవీన్, డిఆర్‌ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, ఆర్‌టిసి రీజనల్ మేనేజర్ మధుసూధన్‌లతో పాటు జిల్లాలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభా పురస్కారం అందుకున్న డిఇఓ మీనాక్షమ్మ

అవార్డు అందుకుంటున్న మీనాక్షమ్మ



అవార్డు అందుకుంటున్న నాగేంద్ర



అవార్డు అందుకుంటున్న ఎస్ఐ కె.ఎం.లింగన్న

కొత్తచెరువు, ఆగస్టు 15, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో జరిగిన 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల యందు జిల్లా విద్యాధికారి మీనాక్షమ్మ ఉత్తమ ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. విద్యాశాఖకు సంబంధించి జిల్లాలో ప్రతిభ కనబరిచినందుకుగాను జిల్లా విద్యాధికారి మీనాక్షమ్మకు శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, కార్మిక, ఉపాధిశిక్షణా శాఖా మంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్‌ల చేతుల మీదుగా ఆమె ఈ అవార్డు అందుకున్నారు.

ఉత్తమ ఎపిఎంగా నాగేంద్ర : శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలం శ్రీసత్సఆయి మండల సమాఖ్యలో ఎపిఎంగా పని చేస్తున్న బి.నాగేంద్ర ఉత్తమ ఎపిఎంగా అవార్డు అందుకున్నారు. ఈ మేరకు పుట్టపర్తి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల యందు డిఆర్‌డిఎ-వైకెపి ప్రాజెక్టు డైరెక్టర్ కె.ఎన్.నరసయ్య చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకోవడం జరిగింది. మహిళా సంఘాల ద్వారా డ్వాక్రా మహిళలకు సంక్షేమ పథకాలు అందించడంలో, సున్నావడ్డీరుణాలు ఇప్పించడంలో తదితర ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఆయనకు ఈ అవార్డు దక్కినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామైక్య సంఘాల సభ్యులు, లీడర్లు, వైకెపి సిబ్బంది ఆయనను అభినందించారు.

ఉత్తమ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా కె.ఎం.లింగన్న : భారత 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉత్తమ సేవలు అందించినందుకు గాను కొత్తచెరువు ఎస్ఐ కె.ఎం.లింగన్నకు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర కార్మిక మరియు ఉపాధి శిక్షణ శాఖా మంత్రి గుమ్మనూరు జయరాం, కలెక్టర్ బసంత్‌కుమార్, ఎస్‌పి రాహుల్ దేవ్ సింగ్‌ల చేతులమీదుగా ఉత్తమ సబ్ ఇన్‌స్పెక్టర్ అవార్డును అందజేశారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని శిరసాని హిల్స్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌నందు జరిగన ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఈ అవార్డును అందించడం జరిగింది. ఫ్రెండ్లీ పోలీస్‌గా వ్యవహరిస్తూ పలు కీలకమైన కేసులను ఛేధించ డమేకాకుండా, కర్ణాటక మద్యం, మట్కా, జూదం, గుట్కా వంటి అసాంఘిక శక్తులను కట్టడి చేయడమే కాకుండా, శాంతి భద్రతలను పరిరక్షించినందు కుగాను, తప్పిపోయిన పలువురికి వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు వద్ద అనతికాలంలోనే చేర్చడం వంటి సేవలకుగాను ఆయనకు ఈ అవార్డు అందించినట్లు తెలుస్తున్నది.

మహనీయుల కలలను సాకారం చేద్దాం

- సబ్‌కలెక్టర్ నవీన్

జెండా వందనం చేస్తున్న సబ్ కలెక్టర్

.పెనుకొండ, ఆగస్టు 15 ప్రభాతవార్త

దేశ భవిష్యత్తు కోసం స్వాతంత్ర్య సమర యోధులు కన్న కలలను సాకారం చేద్దా మని పెనుకొండ సబ్ కలెక్టర్ నవీన్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరిం చుకుని కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల ప్రాణత్యాగ ఫలితంగా స్వాతంత్ర్యం సాధన సాధ్యమైందన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమర యోధులను, మహనీయుల త్యాగాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకో వాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలను కేవలం గోడల పైన కాకుండా మన అందరి హృదయాలలో నిలుపుకోవాలన్నారు. మనము ఈ రోజు ఇంత స్వేచ్ఛగా ఉన్నామంటే ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగా వల్లే అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు స్వర్ణలత, డిప్యూటీ తహశీల్దార్లు, ఆర్ఐలు, సబ్ కలెక్టర్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంతో మంది త్యాగాల ఫలితమే నేటి స్వతంత్ర భారతం

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

పథకాల గురించి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

పుట్లూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త

ఎంతో మంది త్యాగాల ఫలితమే నేటి సాతంత్ర్య భారతమనినో మనం స్వే చ్ఛా వాయువులు పీలుస్తున్నా మంటే ఆనాడు ఎంతో మంది త్యాగాల ఫలి తమని శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని మడ్డిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్తు తరాల కోసం ఎంతో మంది స్వాతంత్ర్య సమరయో ధులు ప్రాణత్యాగాలు చేశారన్నారు. ఒక గొప్ప ప్రజాస్వామ్యం కావాలని ఆ నాడు వారు కలలు కన్నారని అలాంటి గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం నేడు మన జగనన్న పరిపాలనలో చూస్తున్నా మన్నారు. జగనన్న సంక్షేమ పథకాలతో ఎంతో మందికి లబ్ది చేకూరు తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, జెడ్‌పిటిసి, సింగిల్‌విండో అధ్యక్షులు, ఎంపిటిసి లు, సర్పంచులు, మండల కన్వీనర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతపురం రేంజ్ డిఐజి

- అనంతపురంరేంజ్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జెండాకు వందనం చేస్తున్న అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాస్

అనంతపురం క్రైం, ఆగస్టు 15 ప్రభాతవార్త

అనంతపురం రేంజ్ కార్యాలయంలో డిఐజి ఎం.రవిప్రకాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రేంజ్ పరిధిలోని ప్రజలకు, పోలీసులకు శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని అనంతపురం రేంజ్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. దేశ స్వాతంత్ర్య సముపార్జనలో త్యాగ ంచేసిన అమరులను ఈ సందర్భంగా డిఐజి గుర్తు చేసుకుంటూ ప్రసంగించారు. త్యాగధనుల ఆశయా లను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ హనుమంతు, ఆర్ఐ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి

జెండావందనం చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిటౌన్, ఆగస్టు 15 ప్రభాతవార్త

పట్టణంలో 75వ స్వాత ంత్ర్యదినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా స్థానిక వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెదా రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. అనం తరం మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే బటన్ నొక్కి జెండా వందనం చేశారు. అలాగే మున్సిపల్ వైస్‌చైర్మన్లు జెండా ఎగురవే శారు. అదేవిధ ంగా పట్టణం లోని ఆర్యవైశ్య సంఘం ఆధ ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొని గాంధీ సర్కి ల్‌లోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహ నికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే జెండా ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు.

స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే శంకర్ నారాయణ

జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శంకర్ నారాయణ

.పెనుకొండ, ఆగస్టు 15 ప్రభాతవార్త

.పెనుకొండ నగర పంచా యితీ కార్యాలయం వద్ద నిర్వ హించిన 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. అనంతరం పెనుకొండ నగర పంచాయితీ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్ర మంలో నగర పంచాయితీ చైర్మన్ ఫరూక్, కమిషనర్ వం శీకృష్ణ, భార్గవ్, వైస్ చైర్మన్ సునీల్‌కుమార్, నందిని జయశంకర్‌రెడ్డి, టౌన్‌కన్వీనర్ వాల్మీకి నరసిం హు లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నగర పంచా యితీ సిబ్బంది, ముఖ్య నాయకులు అనుబంధ సం ఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శివాజీ వేషధారణ

శివాజీ వేషధారణలో విద్యార్థి సలీమ్

అనంతపురం, ఆగస్టు 15 ప్రభాతవార్త బ్యూరో

76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నగరంలోని సాయి విజ్రాన్ పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న సలీం, చత్రపతి శివా జీ వేషధారణతోపాటు, ఆయన స్త్రీలను గౌరవించాలని చెబుతూ, తలవంచిజీవించకు, గర్వంగా తల ఎత్తి జీవించు చెప్పిన మాటలను ఆంగ్లంలో వివ రించారు. సలీం ప్రసంగానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందించారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకల సంభ్రమం

- శ్రీసత్యసాయి జిల్లాలో రెపరెపలాడిన త్రివర్ణపతాకం - త్యాగధనుల కీర్తి అజరామరం - ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి గుమ్మనూరు జయరాం - ఆహుతుల్ని అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

గౌరవందనం సమర్పిస్తున్న దృశ్యం

ఓపెన్ టాప్ వాహనంలో పరేడ్‌ను పరిశీలిస్తున్న మంత్రి

పుట్టపర్తి, ఆగస్టు 15, ప్రభాతవార్త

75 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని 76వ వసంతంలోకి అడుగిడిన సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో అంగరంగ వైభవంగా వేడుకలు జరిగాయి. శ్రీసత్యసాయి విమానాశ్రయంసమీపాన శిర సాని హిల్స్ పెరేడ్ గ్రౌండ్ వేడుకలకు వేదికగా మారింది. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్‌లు గౌరవ వందనం చేశారు. సభికులను ఉద్దేశించి సుదీర్ఘ సందేశాన్ని అందించారు. ముందుగా జిల్లా ప్రజలకు 76వ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. భారత కీర్తి ప్రతిష్టలు, మహ నీయుల త్యాగాలను స్మరించుకుంటూ, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పరిపాలిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఓపెన్ టాప్ వాహనం ఎక్కి శిరసాని మైదానంలో పరస్పర గౌరవ వందనం స్వీకరించారు. డాగ్ స్క్వాడ్ జాగిలాల వందనాన్ని స్వీకరించారు. వాటి ద్వారా పుష్పగుచ్ఛం అందుకున్నారు. జాగిలాల అద్భుత ప్రదర్శనకు అభినందనలు తెలిపారు. అనంతరం దిశా బృందం, గృహనిర్మాణ శాఖ, ఉపాధి హామీ, వైద్యఆరోగ్య శాఖ, జగనన్న స్వచ్ఛసంకల్పం, 108, 104, రైతుభరోసా, అగ్ని మాపక, పశువైద్యశాఖ, మనబడి శకటాల ప్రదర్శనలను వీక్షించారు. అనం తరం జిల్లాలో వివిధ శాఖల్లో అద్భుతంగా విధులు నిర్వర్తించి అవార్డులకు ఎంపికైన 48 మంది అధికారులకు, 335 మంది ఉద్యోగులకు, వాటిని ప్రదానం చేసి, 15 మంది విద్యార్థులను అభినందించారు. కొత్తగా ఏర్పడిన శ్రీసత్యసాయి జిల్లా కేంద్రంలో అనతికాలంలోనే పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఏర్పాటు చేసి ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోష దాయకమన్నారు. జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, జిల్లా ఎస్‌పి రాహుల్ దేవ్‌సింగ్‌ల కృషి అభినందనీయమన్నారు. ఆ తరువాత ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను మంత్రి గుమ్మనూరు జయరాం సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్, ఎమ్మెల్యేలు సిద్ధారెడ్డి, తిప్పేస్వామి, కియా ఫ్యాక్టరీ ప్రతినిధులు, పెనుకొండ సబ్‌కలెక్టర్ నవీన్, డిఆర్‌ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డ్వామా పిడి విజయప్రసాద్, సుందరమోహన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పౌరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బానిస సంకెళ్లకు విముక్తి అమరవీరుల త్యాగాల ఫలితమే

- 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

మున్సిపల్, మదరస్సాలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే

కదిరి, ఆగష్టు 15, ప్రభాతవార్త : బ్రిటిష్ పాలకుల నుండి బానిస సంకెళ్లను కట్టలు తెంచి భారతదేశానికి స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు లభించాయంటే అమరవీరుల త్యాగఫలితమే అని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. కదిరి మున్సిపాలిటి, మదరస్సా ప్రాంగణంలో సోమవారం 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పథాక ఆవిష్క రణ గావించారు. అనంతరం ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా, స్వేచ్ఛాస్వాతంత్ర్యం, సార్వభౌమాదికారాలు తమకు అందించిన జాతిపిత మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, అల్లూరి సీతారామరాజు, నేతాజి సుభాస్‌చంద్రబోస్, మౌలానా అబ్దుల్‌కలామ్ అజాద్ వంటి ఎందరో మహనీయుల రాజీలేని పోరాట ఫలితంగానే నేడు దేశవ్యాప్తంగా పండ్రాగష్టు వేడుకలను జరుపుకుంటున్నామన్నారు. స్వాతంత్ర్య ఉద ్యమంలో పాల్గొన్న ముస్లిం అమరవీరులు, దేశరక్షణకోసం తమ ప్రాణాలను ఫణంగా పెడుతున్న సైనికులకు శిరస్సు వంచి వారికి పాదాభివందనం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కదిరి మున్సిపాలిటీ సిబ్బందికి, నియోజకవర్గ, పట్టణ ప్రజలకు, ప్రజాప్రతి నిధుల కు ఎమ్మెల్యే స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్ పర్సన్ పరికి నజిమున్ని సాసాదిక్, కమీషనర్ శ్రీహరిబాబు, వైస్ చైర్మెన్‌లు గంగాదేవి, రాజశేఖర్‌రెడ్డి, వాల్మీకి పవన్‌కుమా ర్‌రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ముస్లిం సోదరలు, వివిధ శాఖల డైరెక్టర్‌లు, వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహానుభావుల త్యాగఫలితంగానే భారతదేశానికి విముక్తి

- జాతీ కోసం వారు చేసిన కృషి వెలకట్టలేనిది - అర్ధరాత్రి స్వేచ్ఛగా రోడ్డుపైకి వస్తున్నామంటే వారి పుణ్యమే - పంద్రాగష్టు వేడుకల్లో స్పష్టం చేసిన కందికుంట

బైక్ ర్యాలిలో పాల్గొన్న కందికుంట

భారీ బైక్ ర్యాలిలో నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

కదిరి, ఆగష్టు 15, ప్రభాతవార్త : ఎందరో మహానుభావులు, అలుపెరుగని పోరాట యోధులు తమ ప్రాణాలు బ్రిటిష్ వారి బానిస ఉక్కు సంకెళ్లనుండి భారతదేశానికి విముక్తి కలిగించారని మాజీ ఎమ్మెల్యే, టిడిపి కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట స్పష్టం చేశారు. 75వ స్వాతంత్ర్య దినోత్స వ వేడుకల సందర్భంగా సోమవారం కందికుంట ఆధ్వర్యంలో ఆజాదికా అమృత్ మహోత్సవ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివ చ్చారు. కదిరి దేవరచెరువు, జీవిమాను, అంబేద్కర్, కాలేజి, ఇందిరా గాంధీ సర్కిల్‌ల మీదుగా టవర్‌క్లాక్ మీదుగా భారీ బైక్‌ర్యాలి నిర్వహించారు. అంతకు ముందు మహాత్మాజ్యోతిరావుపూలే, అంబేద్కర్ విగ్రహాలకు కం దికుంట పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ దేశపౌరులందరూ స్వేచ్ఛగా ఆర్ధరాత్రి రోడ్డుపై తిరుగుతున్నారంటే మహనీ యుల త్యాగఫలితమేనన్నారు. దేశఅభివృద్ధికి సమగ్రతకు భిన్నత్వంలో ఎకత్వంగా ప్రపంచ దేశాలు ఆలస్యంగా కొనియాడబడే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా కీర్తిపథాకాలను ఎగరవేసిన దేశంగా భారతదేశం నిలిచిందన్నారు. ఈ సందర్భంగా అందరికి 75వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను తెలియచేశారు.

స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అవుతున్నా రాష్ట్రంలో మహిళలకు స్వాతంత్ర్యం రాలేదు

- రామగిరిలో స్వాతంత్ర్య వేడుకల్లో మాజీ మంత్రి పరిటాల సునీత

జాతీయ జెండాకు వందనం చేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

రామగిరి, ఆగస్టు 15 ప్రభాతవార్త

స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నా రాష్ట్రంలో మహిళలకు స్వాతంత్ర్యం రాలేదని మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యానించారు. శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం తేదేపా కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి పరిటాల సునీత జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూరైన సందర్భంగా ప్రధాని మోదీ పిలుపు మేరకు 15 రోజుల పాటు వేడుకలు నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఇంటి జెండా ఎగురవేసి జాతీయ భావాన్ని చాటారన్నారు. దేశంలో ఎక్కడైనా స్వేచ్ఛా స్వాతంత్ర్యం ఉందేమోకానీ మన రాష్ట్రంలో మాత్రం లేదన్నారు. ఇప్పటికీ చిన్న పి ల్లలు మొదలుకొని విద్యార్థినీలు, వృద్ధులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారన్నారు. ఇలాంటి సంఘట నలు చూసినప్పుడు చాలా బాధగా ఉంటుందన్నారు. ఇక నుంచైనా రాష్ట్రంలో మహిళలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఉండేలా చూడాల్సిన బాధ్యత ముఖ్యమం త్రిపైనే ఉందని సునీత అన్నారు.

కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ వైద్య సేవలు

(మొదటి పేజీ తరువాయి) నారా చంద్రబాబునాయుడు వాటిని నిర్వీర్యం చేశారన్నారు. అయితే 2019లో జగన్ అధికారంలోకి తీసుకొచ్చిన తర్వాత 2446జబ్బులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి చేర్చడమే కాకుండా 108 వ్యవస్థ బలోపేతం కోసం నూతన వాహనాలను కొనుగోలు చేశారన్నారు. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత సమస్యను పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. 1999లో తాను ఎంపిగా ఉన్నప్పుడు మెడికల్ కళాశాల మంజూరైందని, తిరిగి తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రభుత్వ ఆసు పత్రి విస్తరణ పనులు జరుగుతుండటం ఆనందంగా ఉందన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసు పత్రిలో ప్రసవాలు అధికంగా ఉంటున్నందున ప్రత్యేక బ్లాక్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి వైఎస్